# Sensitisazation to ASHA workers ON 08-02-2024 PHC , MADDIPADU






సాక్షి

## ఔషధాల దుష్ప్రభావాలపై అవగాహన అవసరం

మద్దిపాడు: వ్యాధులకు ఉపయోగించే ఔషధాలు దుష్ప్రభావాలు చూపితే వినియోగదారులు తీసుకోవాల్సిన చర్యల గురించి రిమ్స్ ఫార్మకాలజీ డిపార్ట్‌మెంట్ హెచ్‌ఓడీ డాక్టర్ చంద్రకళ మద్దిపాడు పీహెచ్‌సీ వైద్యసిబ్బందికి అవగాహన కల్పించారు. గురువారం మద్దిపాడు పీహెచ్‌సీలో ఆశా డే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఓడీ పాల్గొని ప్రసంగించారు. భారత ఔషధ ప్రబంధ కమిషన్ జాతీయ సమన్వయ కేంద్రం-భారత ఔషధ సహా నిఘా కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఔషధాలు దుష్ప్రభావాలు చూపితే వాటిని నియంత్రించేందుకు కేంద్రం పనిచేస్తుందని తెలిపారు. ఇంజక్షన్లు, మాత్రలు, క్యాప్సుల్స్, వ్యాక్సిన్ ఏవైనా సైడ్ ఎఫెక్ట్స్ చూపితే ఆ మందులు వాడిన వారుగానీ, ఇచ్చిన వారుగానీ నిర్దేశిత ఫార్మేట్‌లో ఆడ్వర్స్ డ్రగ్ రియాక్షన్ మానిటరింగ్ సెంటర్‌ర్ రిమ్స్, ఒంగోలు వారికి తెలిపినా.. లేకుంటే ఏడీఆర్ పీవీపీఐ (ఫార్మకాలజీ విజిలెన్స్ ప్రోగ్రామ్ ఆఫ్ ఇండియా) యాప్‌లో అప్‌లోడు చేసినా సదరు ఔషధాన్ని పరిశీలించి వెంటనే దాని దుష్ప్రభావాన్ని పరీక్షించి దానిని నిషేధించడానికి అవకాశం ఉంటుందని వివరించారు. ఔషధాలు, వాటి దుష్ప్రభావాల గురించి ఆమె వీడియో ద్వారా చూపుతూ వైద్యశాఖ సిబ్బందికి అవగాహన కల్పించారు. ప్రజలలో కూడా అవగాహన పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్‌ఎంలు, ఆశా వర్కర్లను కోరారు. కార్యక్రమంలో ఫార్మకాలజీ డిపార్ట్‌మెంట్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఝాన్సీవాణి, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ తులసీ గోకుల్, డాక్టర్ కృష్ణకాంత్, డాక్టర్ సుప్రియ, ఫార్మకాలజీ పీజీ డాక్టర్లు చంద్రశేఖరబాబు, ప్రసన్న, అబ్రార్, లోకేష్, ముత్తుకుమార్, షబ్నం, జహీర, రమ్య, అబూబకర్, సురభి, శివరామకృష్ణ, పీహెచ్‌సీ డాక్టర్లు శ్రావణ్, జగదీష్, పీహెచ్‌సీ వైద్యశాఖ అధికారులు, సూపర్‌వైజర్లు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రిమ్స్ ఫార్మకాలజీ డిపార్ట్‌మెంట్ హెచ్‌ఓడీ డాక్టర్ చంద్రకళ

**ఆశా వర్కర్‌కు సన్మానం...**

నేలటూరు ఆశావర్కర్ వడేల వరమ్మ జనవరి 31వ తేదీ పదవీ విరమణ చేయడంతో ఆమెను ఆశా డే సందర్భంగా మద్దిపాడు పీహెచ్‌సీ సిబ్బంది, ఆశా వర్కర్లు ఆస్పత్రి డాక్టర్లు సన్మానించి వీడ్కోలు పలికారు.

09/02/2024 | Prakasam(Ongole) | Page : 9
Source : https://epaper.sakshi.com/

# Sensitisazation to SUPERVISIORS , MEDICAL OFFICERS ON 15-02-2024 PRAKASAM DIST.








# Sensitisazation to SUPERVISIORS , MEDICAL OFFICERS ON 16-02-2024 PRAKASAM DIST.





